జొన్నాడ వద్ద వాహనాల తనిఖీ

ప్రజాశక్తి - ఆలమూరు

బిల్లులు పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విజిలెన్స్ టీం ఆధ్వర్యంలో జొన్నాడ సెంటర్ చెక్ పోస్ట్ వద్ద గురువారం వాహనాలను తనిఖీ చేసింది. సెస్ లేని వాటికి మార్కెట్ ఫీజు వసూలు చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి పి.ఎం.గోవిందరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మొట్టమొదటిగా ఈ మండలం నుంచి తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో మార్కెట్ ఫీజు రూపంలో వివిధ వాహనాల నుంచి రూ. 9 వేలు వసూలు అయినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేట్ టు కార్యదర్శి వి.రామకృష్ణ, సూపర్‌వైజర్లు జి.బి.వరప్రసాదరావు, ఎం.లక్ష్మణరావు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది వి.గంగాధర్ పాల్గొన్నారు.

దాళ్వాకు అందని సాగునీరు

- ఇబ్బందులు పడుతున్న రైతులు
- ఎండిపోయిన నరసాపురపు పేట కాలువ

ప్రజాశక్తి-రామచంద్రపురం

దాళ్వా పంట నాట్లు వేసి నెల రోజులు గడవకముందే సాగునీటి అవస్థలు ప్రారంభమయ్యాయి. ఎంతో వ్యయప్రాయాసులకు ఓర్చి రైతన్నలు దాళ్వా సాగు చేస్తున్నారు. ఒకవైపు పెరిగిన పెట్టుబడులు, మరోవైపు పెరిగిన ఎరువులు ధరలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న రైతులకు సాగునీరు అందక మరిన్ని కష్టాలు మొదలయ్యాయి. రామచంద్రపురం మండలంలోని నరసరావుపేట కాలువకు 15 రోజులుగా నీరు అందకపోవడంతో చేలన్నీ ఎండుతున్నాయని, పంట భూములు పగుళ్లు వారుతున్నాయని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కాలువకు నీరు వదలడం లేదని ఇరిగేషన్ అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని నరసాపురపు పేట కాలువపైగల రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే వచ్చే నెలలో పరిస్థితి ఏమిటని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెల్ల లాకుల వద్ద నుంచి రావలసిన నీటిని సక్రమంగా పంపిణీ చేయడం లేదని వంతులు వారిగా రావాల్సిన నీరు కూడా రావటం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇరిగేషన్ ఉన్నతాధికారులు వెంటనే నరసాపురం కాలువకు సాగునీరు అందేలాగా చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

సాగునీరు అందక ఎండుతున్న వరిచేలు

పూర్తిగా ఎండిపోయిన నరసాపురపు పేట కాలువ

400 ఎకరాల్లో సాగవుతున్న పంట

నరసాపురపుపేట పంట కాలువపై సుమారు 400 ఎకరాలు వరి పంట సాగవుతుంది. ఈ కాలవకు నీరు అందకపోతే ఈ పంట దెబ్బతినే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంజన్ ఉన్న రైతులు కొందరు నీరు తోడుకుంటే కౌలు రైతులు మాత్రం కాలము నీరు పైనే ఆధారపడి దాల్వా పంట పండిస్తున్నారు.

పంటకాలువ బాగు చేయిస్తున్నాం

రామచంద్రపురం మండలంలోని నరసాపురం పేట కాలువ పూర్తిగా నాచుతో నిండిపోయిందని దీనిని బాగు చేస్తున్నామని ఇరిగేషన్ ఎఇ ప్రవీణ్ తెలిపారు. 15 రోజులుగా కాలువకు నీరు రావడం లేదన్న ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పారు. దాళ్వాకు సరిపడనంత నీరు కాలువల్లో రాదని, దీనితో వంతులు వారీగా రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. నరసాపుర పేట కాలువ పూర్తిగా నాచుతో నిండిపోయి ఉందని రైతులు శ్రమదానం చేసి బాగు చేసుకుంటామని చెప్పిన అది అమలు కాలేదని తాము 25 మంది కూలీలతో కాలువను బాగు చేస్తున్నామన్నారు. రెండు రోజుల్లో సాగునీరు పునరుద్ధరిస్తామని ఆయన వివరించారు. వెల్ల లాకుల గుమస్తా కృష్ణను వివరణ కోరగా గత వారం రోజులుగా 4.2 అడుగులు నీటిమట్టం కాలువలకు వస్తోందన్నారు నాలుగో పాయింట్ ఆరు అడుగులకు లెవెలింగ్ ఉంటే పంటచేలకు సక్రమంగా నీరు అందుతుందని దీనిపై ఉన్నతాధికారుల దష్టికి సమస్యను తీసుకెళ్లామని త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని వివరించారు.

సాగునీరు లేకుంటే మిగిలేది నష్టమే

దాళ్వా పంటకు సాగునీరు సక్రమంగా అందకపోతే కౌలు రైతులు విపరీతంగా నష్టపోతారని పంట దిగుబడి తగ్గిపోతుంది దాళ్వా పంటకు ఎండలు పెరిగేకొద్దీ సాగునీటి అవసరాలు పెరుగుతాయి. నరసాపురపు పేట కాలువకు సాగునీరు సక్రమంగా అందక రైతులంతా ఇ క్కట్ల గురవుతున్నారు. వివరించారు కాలువల్లో నీటి ప్రవాహం పెంచేందుకు ఇరిగేషన్ అధికారులు చర్యలు చేపట్టాలి.

- వీధి తాతయ్య,కౌలు రైతు, నరసాపురపుపేట

ఎన్నికల బాండ్లపై సుప్రీం తీర్పు చారిత్రాత్మకం

హర్షం వ్యక్తం చేసిన సిపిఎం జిల్లా కమిటీ

ప్రజాశక్తి-అమలాపురం

ఎన్నికల బాండ్లను రాజ్యాంగ విరుద్ధంగా పేర్కొంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని సిపిఎం డాక్టర్ బిఆర్అంబేద్కర్ కోనసీమ కమిటీ గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది. సిపిఎం (యం) స్వాగతిస్తోందని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల బాండ్లకు వ్యతిరేకంగా కోర్టులో సిపిఎం కూడా పిటిషన్ దాఖలు చేసిందని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు అన్నారు ఎన్నికల ప్రక్రియలో, ఎన్నికల ఖర్చులో పారదర్శకత ఉండాలని కోరుకున్న వారిలో సిపిఎం ముందు వరసలో ఉందన్నారు ఈ తీర్పు నేపథ్యంలో ఎన్నికల బాండ్లను పూర్తిగా నిషేధించాలని, ఏ కంపెనీ అయినా, ఏ వ్యక్తైనా ఎవరికి ఎంత డబ్బు ఇస్తున్నాడో, ఆ పార్టీ ఎంత ఖర్చు పెడుతుందో లెక్క ఉంటేనే నల్లధనం ప్రవాహాన్ని అడ్డుకోగలమన్నారు. అధికార పార్టీ ప్రత్యేకించి మోడీ ప్రభుత్వం ప్రత్యర్ధి పార్టీల పైకి ఇడి, ఐటి వంటి సంస్థలను ప్రయోగించి వారి దగ్గరున్న డబ్బును లాక్కోవడం, తమ పార్టీ అభ్యర్థులు పెట్టే ఖర్చులపై ఎలాంటి ఆంక్షలు లేకుండా స్వేచ్ఛగా వదిలేయడం జరుగుతుందన్నారు. అన్ని పార్టీలకు ఎన్నికల్లో ఖర్చు పెట్టేదానికి ఒకే విధమైన విధివిధానాలు ఉంటే ఎన్నికల సంస్కరణల్లో ఒక ముఖ్యభాగం పూర్తవుతుందన్నారు ఆ దిశగా సుప్రీంకోర్టు కూడా చొరవ తీసుకుని నియమ నిబంధనలు రూపొందించాలన్నారు. ఎన్నికలలో ఖర్చులలో పారదర్శకత లోపించడం వల్ల శత కోటీశ్వరులు ఎంపీలు, ప్రజా ప్రతినిధులై వారికి అనుకూలమైన చట్టాలు చేసుకుంటున్నారన్నారు. ప్రజల ప్రయోజనాలను గాలికి వదిలేస్తున్నారన్నారు ప్రజల సంక్షేమానికి, దేశ అభివద్ధికి ఈ ఎన్నికల పద్ధతికి సంబంధం ఉందన్నారు. ఎన్నికలలో దొంగడబ్బును అరికట్టగలిగితే ఎన్నికల వ్యవస్థను ఒక క్రమపద్ధతిలోకి తీసుకురావచ్చన్నారు. ఎన్నికల బాండ్లను రాజ్యాంగ విరుద్ధంగా పేర్కొంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సిపిఎం స్వాగతిస్తోందని కారెం వెంకటేశ్వరరావు తెలిపారు

మద్యం దుకాణాన్ని తొలగించాలని ధర్నా

పాల్గొన్న ఐద్వా నాయకులు, మహిళలు

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం పట్టణం శ్రీరాంపురం స్థానిక విత్తనాల వారి కాలువగట్టు సమీపంలో ఇళ్ల మధ్యన నూతనంగా మద్యం దుకాణం ఏర్పాటు చేస్తున్న తొలగించాలంటూ ఐద్వా ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఇళ్ల మధ్యలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి లిక్కర్ డిపో మేనేజర్ ప్రజలు జీవితాలతో చెలగాటమాడుతున్నారని స్థానికులు ఆరోపించారు. ఈ ధర్నా లో ఐద్వా జిల్లా కార్యదర్శి నాగ వరలక్ష్మి మహిళా నాయకులు భవాని,విశాలాక్షి, సరోజినీ, పద్మ, బాలమణి, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న ఐద్వా నేతలు, మహిళలు

గ్రామాలకు బస్సు సౌకర్యం

ప్రజాశక్తి-అయినవిల్లి

గ్రామాలకు వెళ్లే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం బస్సు సౌకర్యం కల్పిస్తుందని మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు గురువారం నేదునూరు గ్రామం మీదుగా అమలాపురం వయా నల్లచెరువు మరియు నేదునూరు, ముక్కామల మీదుగా రావులపాలెం బస్సును మంత్రి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు గన్నవరపు శ్రీనివాసరావు, ఎంపిపి మట్టపర్తి నాగ విజయలక్ష్మి, పండు, ఎఎంసి ఛైర్మన్ వీటుకూరి వెంకట్ రాజు, సొసైటీ ఛైర్మన్ జోగి బాబ్జి, కనుమూరి అబ్బాయి రాజు, చిలువూరి సాయిరాజు, కామన కష్ణమూర్తి, గ్రామ పార్టీ అధ్యక్షులు తిప్ప చైతన్య తదితరులు పాల్గొన్నారు.

నేదునూరులో బస్సును ప్రారంభిస్తున్న మంత్రి విశ్వరూప్

జ్ఞాపిక అందిస్తున్న బుల్లియ్య తదితరులు

ఘనంగా గొల్లపల్లి పుట్టినరోజు

ప్రజాశక్తి - అంబాజీపేట

రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు పుట్టినరోజు వేడుకలు తాటిపాకలో ఆయన స్వగహం నందు అంబాజీపేట టిడిపి శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఎన్‌టిఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య ఆధ్వర్యంలో శాలువా కప్పి స్టీల్ బింద్ జ్ఞాపికగా అందజేసి సత్కారించారు. రాష్ట్ర ఎంబిసి సభ్యులు యడ్లపల్లి తుక్కియ్య ఏర్పాటు చేసిన కేకును గొల్లపల్లి కట్ చేసి కార్యకర్తలకు పంచారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కేతా శ్రీనివాస్, టిడిపి నాయకులు మోకా శీను,వి.సాయి, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

దళిత సంక్షేమ సేన అధ్యక్షునిగా ప్రసాద్

ప్రజాశక్తి -రామచంద్రపురం

నియోజకవర్గ దళిత సంక్షేమ సేన అధ్యక్షునిగా మద్దా ప్రసాద్ ని నియమించినట్లు రాష్ట్ర దళిత సంక్షేమ సేన అధ్యక్షులు పిట్టా జానకి రామారావు తెలిపారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసాద్ మాట్లాడుతూ దళిత సంక్షేమ సేన అభివృద్ధికి కృషి చేస్తాననితెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శిలు బుంగ రాజు, మద్దా చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లకు పురస్కారాల ప్రదానం

ప్రజాశక్తి-అమలాపురం

స్థానిక కలెక్టరేట్లో వాలంటీర్లకు అభినందన పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. గుంటూరు జిల్లా ఫిరంగిపురం నందు సిఎం జగన్ వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అదేవిధంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కేంద్రం స్థానిక కలెక్టరేట్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి శాసనసభ నియోజకవర్గంలో విధి నిర్వ హణలో విశేష ప్రతిభ కనబరిచిన ఐదుగురికి సేవా వజ్ర అవార్డులు ప్రకటించి ఒక్కొక్కరికి రూ.45 వేలు చొప్పున అవార్డును ప్రశంసాపత్రాన్ని మెడల్‌ను ద్వారా పురస్కరించే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రారంభించారు. అదేవిధంగా ప్రతి మండలం, మున్సిపా లిటీ నుంచి ఐదుగురిని ఎంపిక చేసి సేవారత్న పురస్కారంగా రూ.30 వేలు నగదును, మెడల్ ను, మిగిలిన వాలం టీర్లు అందరికీ సేవా మిత్ర కింద రూ.15 వేల నగదు అవార్డును ప్రశంసా పత్రాన్ని మెడల్ ను బహుకరించి సత్కరిం చారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ వాలంటీర్ల సేవలకు గుర్తింపుగా ప్రతి ఏడాది పురస్కారాలను అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామ వాలంటీర్లను వందనం పేరుతో సన్మానించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 22 వరకు ఎంఎల్ఎల ఆధ్వ ర్యంలో జరుగుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా సేవా మిత్ర అవార్డులు 9,417 మంది వాలంటీర్లకు, సేవారత్న పురస్కారాలు130 మంది వాలంటీర్లకు, సేవా వజ్ర పుర స్కారాలు 34 మంది వాలంటీర్లకు వెరసి 9,581 వాలంటీర్లు రూ.14 కోట్ల 66 లక్షల 85 వేలు మేర పురస్కారాల ద్వారా లబ్ధి పొందారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్, గ్రామ వార్డు సచివాలయం నోడల్ అధికారి కే భీమేశ్వరరావు, బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు పికె.రావు, హితకారిణి సమాజం చైర్మన్ కాశీ బాలమునికుమారి, మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ ఖాదర్, దృశ్యకళల అకాడమీ చైర్మన్ వాలంటీర్లు పాల్గొన్నారు.

వాలంటీర్లకు పురస్కారం అందజేస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా తదితరులు

ఆసరా నాలుగో విడత చెక్కుల పంపిణీ

జిల్లాలో పలు చోట్ల వైఎస్ఆర్ ఆసరా నాలుగో విడత చెక్కులను లబ్ధిదారులకు గురువారం ప్రజాప్రతినిధులు అందజేశారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

మండపేట వైఎస్ఆర్ ఆసరా నాలుగవ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వేగుళ్ల పట్టాభిరామయ్యా చౌదరి, మున్సిపల్ కోప్షన్ సభ్యులు రెడ్డి రాజబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రి పాపారాయుడు, వైసిపి యువ నాయకులు తోట పథ్వీరాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పట్టణంలోని 919 స్వయం సహాయక సంఘాలకు రూ.7 కోట్ల 47 లక్షలాల చెక్కును అందజేశారు. అనంతరం మెప్మా విభాగంలో ఉత్తమ సేవలు అందించిన ఆర్పీలను సత్కరించారు. కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్లు కొప్పిరెడ్డి పద్మావతి, కౌన్సిల్ విప్ పోతంశెట్టి ప్రసాద్, కమిషనర్ బి.రాము, మెప్మా టిఎంసి అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **రాజోలు** మహిళా సాధికారతే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఎ రాపాక వరప్రసాదరావు అన్నారు. వైఎస్సార్ ఆసరా నాలుగో విడత కార్యక్రమంలో భాగంగా గురువారం రాజోలు డిగ్రీ కళాశాల ఆవరణలో లబ్దిదారులకు చెక్కు అందజేశారు. రాజోలు మండలంలోని 11,489 మంది లబ్దిదారులకు రూ.11.54కోట్లు, మామిడికుదురు మండల లోని 4,110 మంది లబ్ధిదారులకు రూ.2.92 కోట్లు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో రాజోలు, మలికిపురం జెడ్‌పిటిసి సభ్యులు మట్టా శైలజ, బళ్ళ ప్రసన్న కుమారి, రాజోలు మండలపార్టీ అధ్యక్షులు కట్టా శ్రీనువాస్, రాజోలు సర్పంచ్ రేవు జ్యోతి, కంచర్ల శేఖర్, పాటి శివ కుమార్, తెన్నేటి కిషోర్, రాజోలు, మామిడికుదురు ఎపిఎంలు, మహిళ సమైఖ్య అధ్యక్షురాలు కె.దుర్గా భావానీ తదితరులు పాల్గొన్నారు.


మండపేటలో చెక్కు అందజేస్తున్న ఎంఎల్‌సి తోట, చైర్‌పర్సన్ రాణి


రాజోల్లో చెక్కు అందజేస్తున్న ఎంఎల్ఎ వరప్రసాదరావు

లక్ష పెన్నుల వితరణ

ప్రజాశక్తి-అయినవిల్లి

అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి ఆలయంలో లక్ష పెన్నుల పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. స్వామి వారి పాదాల చెంత మూడు రోజులగా లక్ష కలముల ఉంచి పూజలు నిర్వహించారు. అనంతరం గురువారం జెడ్‌పిటిసి సభ్యుడు గన్నవరపు శ్రీనివాసరావు, ఎంపీపీ మట్టపర్తి నాగ విజయలక్ష్మి, అలయ చైర్మన్ గుత్తుల నాగబాబు చేతులు మీదుగా విద్యార్థులకు, భక్తులకు లక్ష పెన్నులు వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మేడిశెట్టి శ్రీనివాస్, కుడిపూడి రామకష్ణ, కడలి భూపతి ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

అయినవిల్లిలో విద్యార్థులకు పెన్నుల పంపిణీ

కార్టూ'నిజం'



డిమాండ్లు నెరవేర్చాలని జెఎసి నిరసన

ప్రజాశక్తి-కొత్తపేట

డిమాండ్లు పరిష్కారం కొరకు గురువారం ఎపిజెఎసి రాష్ట్ర పిలుపుమేరకు జెఎసి కొత్తపేట తాలూకా యూనిట్ చైర్మన్ మోటూరి రామారావు ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కొత్తపేట తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణములో ఉద్యోగులు, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన చేశారు ఈ నిరసన ప్రదర్శన లో కొత్తపేట జెఎసి కో చైర్మన్ వై.సత్తిరాజు, కన్వీనర్ నల్లా వెంకట రామారావు, వైస్ ఛైర్మన్ లు కెపిసిఎచ్.సూర్యా రావు, ఆచంట రామచంద్ర ప్రసాద్, ఎవి. సుబ్బారావు, తుల్లూరు విజయకృష్ణ, జాయింట్ కన్వీనర్‌లు జి.రామ కుమార్, బి.శేష గిరిరావు, వై.మురళి, కోశాధికారి బి.నారాయణ , మరియు వివిధ సంఘాల కార్యవర్గ సభ్యులు,ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, కార్మికులు పాల్గొన్నారు.

కొత్తపేటలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న జెఎసి

టిడిపి ఆధ్వర్యంలో 'బాబు ష్యూరిటీ'

జిల్లాలో పలు గ్రామాల్లో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం గురువారం నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

ఉప్పలగుప్తం భీమనపల్లి పంచాయతీ మంచెంవారి పాలెం, రాయుడుపాలెం తదితర గ్రామాలలో గురువారం బాబు షఉరిటి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం మాజీ ఎంఎల్ఎ, అమలాపురం నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జ్ అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ప్రవేశపెట్టనున్న సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరించి కరపత్రాలు అందజేశారు. సర్పంచ్ లు చిక్కం పెదబాబు, నల్లా బాపండి, ఎంపిటిసి సభ్యుడు దేశంశెట్టి నాగరత్న కుమారి, టిడిపి మండల అధ్యక్షుడు ఆరిగెల నానాజీ, మాజీ ఎంపిపి బొర్రా ఈశ్వరరావు,మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. **మండపేట** మండలంలోని ఏడిద గ్రామంలో 6వ రోజు బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమం జరిగింది. ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు టిడిపి శ్రేణులతో కలసి గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కరపత్రాల అందజేస్తున్న ఆనందరావు, నాయకులు

ఫిషింగ్ హార్బర్ నిర్వహణకు కమిటీ

ప్రజాశక్తి-అమలాపురం

అంతర్వేది పల్లిపాలెం ఫిషింగ్ హార్బర్ నిర్వహణ కొరకు 14 మంది సభ్యులతో ఒక కమిటీని నియమించినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నందు ఫిషింగ్ హార్బర్ నిర్వహణ కమిటీ మొట్టమొదటి సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కమిటీలు ఎనిమిది మంది అధికారులు ఆరుగురు అనధికారులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. హార్బర్ ప్రాంతాన్ని అత్యంత పరిశుభ్రంగా ఉండేందుకు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత నివ్వాలని ఆయన కమిటీ సభ్యులు సూచించారు. కమిటీ సభ్యులకు రెండు రోజులు ముందుగా నోటీసు అందించి సమావేశం నిర్వహించి వారి అభిప్రాయా లను క్రోడీకరించా లని జిల్లా మత్స్య శాఖ అధికారి ఎన్ శ్రీనివాసరావును ఆదేశించారు. హార్బర్ కు వచ్చే మూడు, నాలుగు చక్రాల వాహనాలకు టోల్గేట్ నిర్వహణ కొరకు టెండర్లు పిలిచి ఎక్కువగా కోడ్ చేసిన ఏజెన్సీలకు టెండర్ ఖరారు చేయాలని ఆదేశించారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుండి చి మార్చి 31వ తేదీ వరకు నాలుగు త్రైమాసి కాలలో నిధులు ఏజెన్సీ నుండి కమిటీ జాయింట్ ఖాతాకు జమ చేసేలా విధివిధానాలు రూపొందిం చాలని జిల్లా మత్స్యశాఖ అధికారిని ఆదేశించారు. కమిటీ సభ్యుల ఆమో దంతో వాహనాల సైజు పరిమాణం ఆధారంగా టోల్ గేట్ నిర్ణయించాలని ఆయన ఆదేశించారు. ఐదు కేజీల పరిమాణం వరకు హార్బర్ నుండి చేపలు కొనుగోలు చేసి తీసుకెళ్లే గహ వినియోగ దారుల పై ఎటువంటి టోల్ గేట్ చార్జీలు విధించరాదని సూచించారు. హార్బర్ భద్రత కొరకు ఏజెన్సీ ద్వారా ఇద్దరు సెక్యూరిటీ గార్డులను నియమించాలని ఒకరు 12 గంటలు మరొకరు మరో 12 గంటలు విధులు నిర్వహించే విధంగా విధివిధానాలు ఖరారు చేయాలన్నారు. మినీ ఫిష్ హార్బర్ నిర్మాణానికి అంచ నాలు రూప కల్పన చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఎన్.శ్రీనివాసరావు ఎడి వర్ధన్, ఎఫ్‌డిఒలు, సాగర్ మిత్ర బేగం, గ్రామ మత్స్య సహాయకుడు అర్జున్, సర్పంచ్ వి శ్రీనివాస్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, అధికారులు

రహదారి భద్రతపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-ముమ్మిడివరం

వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటించాలని డా. బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రవాణా అధికారి అశోక్ ప్రతాప్ పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలులో భాగంగా మండలంలోని అన్నంపల్లి టోల్ ప్లాజా వద్ద శుక్రవారం గురువారం కళాశాల విద్యార్థులతో కలిసి డాక్టర్ బిఆర్అంబేద్కర్ కోనసీమ జిల్లా రవాణా అధికారి అశోక్ ప్రతాప్ తదితరులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన లేకపోవడం వలనే రోడ్ ప్రమాదాలు జరుగుచున్నాయన్నారు. వాహనదారులంతా హెల్మెట్ ధరించి, సీట్ బెల్ట్ పెట్టుకోవడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కాశీ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆదుర్రులో స్థానికులతో మాట్లాడుతున్న విప్పర్తి

లంక గ్రామాల్లో పర్యటించిన విప్పర్తి

ప్రజాశక్తి-మామిడికుదురు.

ఆదుర్రు, మాకనపాలెం, పాశర్లపూడి లంక గ్రామాల్లో గురువారం పి.గన్నవరం నియోజకవర్గం వైసిపి కన్వీనరు విప్పర్తి వేణుగోపాల్ పర్యటించారు. ఆయన స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే వాలంటీర్ల పై ప్రతిపక్షలు విషం చిమ్ము తున్నాయని ప్రజలు వాస్తవాలు గ్రహించలన్నారు. సిఎం జగన్ పాదయాత్ర లో ఇచ్చిన హామీలు కంటే ఎక్కువ సంక్షమ పథకాలు అమలు చేశారన్నారు. జగన్ సర్కార్ ను ఆదరించా లన్నారు. కార్యక్రమంలో కొమ్ముల రాము, జక్కంపూడి తాతాజీ, తులా గోపాలకష్ణ, నెల్లి దుర్గా ప్రసాద్, చిక్కం బుజ్జిబాబు, ముత్యాల నర సింహారావు, కుసుమ మహాలక్ష్మమ్మ, మద్దాల ప్రభాకరరావు, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

దాడి చేసిన వ్యక్తిపై కేసు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

తనకు ఇవ్వవలసిన డబ్బులు అడిగినందుకు ఒక మహిళను కొట్టి గాయపరిచిన వ్యక్తిపై పోలీసు కేసు నమోదు చేశారు. వారి వివరాలు ప్రకారం మండలం లోని వసంతవాడ గ్రామానికి చెందిన సిర్ర విజయలక్ష్మి అదే గ్రామానికి చెందిన తానేటి ప్రసన్న కు ఇటీవల కాలంలో కొంత బంగారం డబ్బులు ఇచ్చింది. కానీ ప్రసన్న విజయలక్ష్మి వద్ద నుండి తీసుకున్న బంగారం డబ్బులు ఇవ్వకపోవడంతో విజయలక్ష్మి డబ్బులు బంగారం ఇవ్వమని ప్రసన్నను అడిగింది. ఎందుకు నీకు డబ్బులు ఇవ్వాలంటూ ఆమెపై దాడి చేసి గాయపరిచాడు . విజయలక్ష్మి కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆస్పత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.శ్రీనివాసు తెలిపారు

పెళ్లి కారుకు తృటిలో తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి - జగ్గంపేట

వైజాగ్ నుంచి రాజమహేంద్రవరం వైపు వెళ్తున్న పెళ్లి కారుకి తృటిలో ప్రమాదం తప్పింది. స్థానిక హైవే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం మండలంలోని రామవరం భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో పశ్చిమ గోదావరి జిల్లా నుంచి వస్తున్న టిప్పర్ లారీ డ్రైవర్ కారుని ఢీకొనడంతో పక్క భాగం ధ్వంసమైంది. కాగా ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదని పోలీసులు తెలిపారు.

లారీ ఢీకొని విద్యార్థి మరణం

ప్రజాశక్తి-మండపేట

స్థానిక మెహర్ బాబా ఆశ్రమ సమీపంలో గురువారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ విద్యార్థి అక్కడికక్కడే మతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. కపిలేశ్వరపురం మండలంలోని అంగర గ్రామానికి చెందిన పడాల వీర మణికంఠ(18) అలియాస్ అఖిల్ పట్టణంలోని ఓ ప్రయివేటు కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతున్నాడు. గురువారం తన స్నేహితునితో కలిసి మోటార్ సైకిల్ పై మండపేట నుంచి ద్వారపూడి వైపు వెళ్తుండగా మెహర్ బాబా ఆశ్రమం వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న లారీ ఢీకొంది. దీంతో అఖిల్ లారీ చక్రాల కింద పడి అక్కడికక్కడే మతి చెందాడు. అతని స్నేహితుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. మతునికి తండ్రి, తల్లి, ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. రామచంద్రపురం డిఎస్‌పి రామకష్ణ, టౌన్ సీఐ అఖిల్ జామలు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

గుర్తుతెలీని వాహనం ఢీకొని ఇద్దరు మృతి

ప్రజాశక్తి-నల్లజర్ల

పుల్లలపాడు వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యా భర్తలు మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నల్లజర్ల పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన వాక సత్య రమ్య (24) భర్త వాక రామకష్ణ (35) బుధవారం వారి ఇంటి వద్ద నుంచి నల్లజర్ల వస్తుండగా పుల్లలపాడు సచివాలయం వద్ద 16వ నెంబరు జాతీయ రహదారిపై వెనుక నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ఘటనలో తీవ్ర గాయాలతో రోడ్డుపై పడి ఉన్న సత్య రమ్య రామకష్ణను స్థానికులు సహకారంతో 108లో తాడేపల్లిగూడెం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో సత్య రమ్య మృతి చెందగా, రామకృష్ణ ఆసుపత్రిలో మృతి చెందినట్లు నల్లజర్ల పోలీసులు తెలిపారు. ఎస్ఐ టివి.సురేష్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పేకాడుతున్న ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి-కడియం

వేమగిరిలోని సత్య నాగలక్ష్మి నర్సరీ సమీపంలో పేకాట శిబిరంపై దాడిచేసి ముగ్గురుని అరెస్టు చేసామని కడియం సిఐ బి.తులసీధర్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.20,100 నగదు, 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నామని సిఐ తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి రామకృష్ణ

నలుగురు బైకుల దొంగల అరెస్ట్

17 మోటార్ సైకిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-రామచంద్రపురం

పలు మోటార్ సైకిళ్లు దొంగతనానికి పాల్పడుతున్న నలుగురు ముద్దాయిలను రామచంద్రపురం పోలీసులు అదుపులోకి తీసుకున్నారని డిఎస్‌పి బి. రామకష్ణ తెలిపారు. ఆయన పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దీనికి సంబంధించిన వివరాలు తెలిపారు. ఈనెల 8న రామచంద్రపురం చర్చి కాంపౌండ్ లో మోటార్ సైకిల్ దొంగతనానికి గురైందన్న ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామని దీంతో పాటుగా ఇటీవల బైకులు చోరీలు అధికమయ్యాయన్ని దృష్టి సారించామన్నారు. జిల్లా ఎస్‌పి ఆదేశాలతో నిందితులను గుర్తించి అరెస్టు చేశామన్నారు. నిందితులు సలాది ఉదయ సాయి, పెమ్మిరెడ్డి బాల వెంకట్, అమల దాసు నాగబాబు, కొప్పిశెట్టి దిలీప్ లు వ్యసనాలకు బానిసై దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు విచారణలో వారు అంగీకరించినట్లు డిఎస్‌పి వివరించారు. వీరు వద్ద నుంచి మొత్తం 17 మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నామని అన్నారు. వాటి విలువ రూ11 లక్షల 45 వేలు ఉంటుందని అంచనా వేశారు. 17 బైకులు రామచంద్రపురం, ద్రాక్షారామ, పామర్రు, సామర్లకోట, యానం, రాయవరం, అంగర, మండపేట, ప్రాంతాల్లో దొంగిలించిన వి గా పోలీసులు గుర్తించారు. విలేకరుల సమావేశంలో రామచంద్రపురం సిఐ పి.దొర రాజు, ఎస్ఐ సురేష్ బాబు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. కేసును చేదించిన పోలీసులను జిల్లా ఎస్‌పి అభినందించినట్లు డిఎస్‌పి తెలిపారు.

డీలర్లు, రైస్ మిల్లర్లతో జెసి సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని రైస్ మిల్లర్లు, హోల్‌సేల్, సూపర్ మార్కెట్ ట్రేడర్లు, హోల్ రిటైల్ డీలర్లు తమ వద్ద నిలువ ఉన్న ఐదు కేటగిరీల వస్తువుల నిల్వలను వెబ్ పోర్టల్ నందు డేటా ఎంట్రీ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్ ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో కోనసీమ జిల్లావ్యాప్తంగా ఉన్న హోల్‌సేల్ డీలర్లు, రైస్ మిల్లర్లు ట్రేడర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు వర్తకులు డీలర్లు తమ వద్దనున్న బియ్యం తదితర ఐదు కేటగిరీలకు చెందిన నిత్యావసరాల నిల్వలను కేంద్రం రూపొందించిన వెబ్ పోర్టల్ లో లాగిన్ క్రియేట్ చేసుకుని ప్రతి శుక్రవారం క్రమం తప్పకుండా తమ వద్దనున్న ఐదు కేటగిరీల సరుకుల నిల్వలను క్వింటాళ్ల పరిమాణంలో యాడ్ స్టోర్ లొకేషన్ లో అప్లోడ్ చేస్తూ సెల్ఫ్ డిక్లరేషన్ చేయాల జెసి ఆదేశించారు. వివిధ రకాల తనిఖీ అధికారులు మీ యొక్క మిల్లులకు స్టోరేజ్ పాయింట్లకు తనిఖీకై వచ్చిన సందర్భంలో అక్కడ ఉన్న నిల్వలు వెబ్ పోర్టల్‌లో నమోదు చేసిన ఉన్న నిల్వలకు ఎటువంటి వ్యత్యాసాలు ఉండకూడదన్నారు మిల్లర్లు తమ వద్దనున్న ధాన్యం బియ్యం నిల్వలను వెబ్ పోర్టల్లో చూపాల్సి ఉంటుందన్నారు. ప్రతి రైస్ మిల్‌లో తప్పనిసరిగా సిసి కెమెరాల నిఘాలో కార్యకలాపాలు నిర్వహించాలన్నారు. రైస్ మిల్లర్లకు ప్రభుత్వపరంగా నిర్దేశించిన లక్ష్యాలు సాధనకై కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎ.పాపారావు, జిల్లా పౌర సరఫరాల సహాయ మేనేజరు నాగేశ్వరరావు, కోనసీమ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొండలరావు, సాధారణ కార్యదర్శి కె..వెంకట లక్ష్మీ నరసింహరావు ,సంయుక్త కార్యదర్శి చినబాబు, జిల్లావ్యాప్తంగా ఉన్న ట్రేడర్స్, హోల్సేల్ డీలర్స్, విక్టరీ బజార్ ప్రతినిధులు పౌరసరఫరాల డిప్యూటీ తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జెసి

రోడ్డు పనులను అడ్డుకున్న గ్రామస్తులు

శివల మీదుగా దంగేరు వరకు మెయిన్ రోడ్డు పనులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని ఎర్ర పోతవరం నుంచి శివల మీదుగా దంగేరు వరకు ఆధునికీకరిస్తున్న మెయిన్ రోడ్డు పనులను శివల, దంగేరు సరిహద్దులో గ్రామస్తులు అడ్డుకున్నారు. కేంద్ర రోడ్డు అభివృద్ధి నిధుల నుంచి మూడు రోడ్లకు కలిపి ర.20 కోట్లు మంజూరు కాగా ఈ రోడ్డుకు సుమారు రూ.మూడు కోట్లతో అభివద్ధి పనులు ప్రారంభించారు.

ఎర్ర పోతవరం నుంచి శివల వరకు ఏడు మీటర్లు లో రోడ్డు నిర్మించారు. ఇక శివల నుంచి దంగేరు వరకు రోడ్డును ఐదు మీటర్లకు కుదించారు. శివల నుంచి దగ్గరి వరకు గల రోడ్డు వెడల్పు తక్కువగా ఉండటంతో పాటు ఒకవైపు పంటచేలు మరోవైపు పంట కాలువ ఉండడంతో దీనిని ఐదు మీటర్లకు కుదించారు. విషయం తెలుసుకున్న దంగెరు శివల గ్రామస్తులు గురువారం మెయిన్ రోడ్డు పై కూర్చుని పనులను అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న కాంట్రాక్టర్ నాగిరెడ్డి, ఆర్అండ్‌బి అధికారులు డిఇ సూర్యనారాయణ, జెఇ కిషోర్ సంఘటన స్థలానికి వచ్చి రెండు గ్రామాల ప్రతినిధులతోనూ చర్చించారు. అయితే గ్రామస్తులు ఈ రోడ్డు మొత్తం ఏడు మీటర్లు నిర్మించాలని పట్టుబట్టారు. ఎప్పటికీ రోడ్డు పనులు ఆలస్యం అయ్యాయని నిధులు సరిపోవడం లేదని కాంట్రాక్టర్ తో పాటు ఆర్ అండ్ బి అధికారులు గ్రామస్తులకు సూచించారు. అదేవిధంగా కాలవైపు పంటచేల వైపు రోడ్డు విస్తరణ చేయడానికి వీలు కలగడం లేదని ఈ సందర్భంగా వారు వివరించారు. అయితే నిధులు ఎంతవరకు వచ్చినా రోడ్డు మాత్రం ఏడు మేటర్లు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని లేదంటే రోడ్డు పనులు నిలిపివేయాలని గ్రామస్తులు తెలిపారు. దీనిపై ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు చేపడతామని డిఇ సూర్యనారాయణ హామీ ఇచ్చారు. ఇలాగ సర్వేలను పిలిచి ఏడు మీటర్లు ఎక్కడకొస్తుందో సర్వే చేసి మక్కులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దంగేరు గ్రామ సర్పంచ్ కొప్పిశెట్టి వెంకటరమణ, శివల సర్పంచ్ అనసూరి సాయిబాబు, కుడుపూరు సర్పంచ్ పిల్లి రాంబాబు, వ్యవసాయ సలహా మండల చైర్మన్ ఇళ్ళ సూర్య నారాయణ, దంగేరు ఎంపిటిసి కొప్పిశెట్టి లక్ష్మణ్, టిడిపి రైతు విభాగం నాయకులు బలుసు శివప్రసాద్, సుబ్బు, శివల, దంగేరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న అధికారులు

శివల నుంచి దంగేరు వేస్తున్న మెయిన్ రోడ్డు ఇదే

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌జెడి జి.నాగమణి

మండల అధికారుల పనితీరుపైనే విద్యాప్రగతి

ఆర్‌జెడి జి.నాగమణి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

మండల విద్యాశాఖ అధికారుల పనితీరుపైనే విద్యా ప్రగతి ఆధారపడి ఉంటుందని విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ జి. నాగమణి అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని ఎయిమ్స్ ఇంజినీరింగ్ కళాశాలలోని జిల్లా కార్యాలయాల ప్రాంగణం ఆడిటోరియం హాలు నందు గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.కమలకుమారి అధ్యక్షతన మండల విద్యా శాఖాధికారులు సమీక్ష సమావేశానికి ఆర్‌జెడి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యాశాఖలో వివిధ స్థాయిలో పని చేస్తున్న అధికారులు పనితీరును మెరుగుపరచుకోవాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు పాఠశాలల్లో నిర్వహించే అసెంబ్లీ సమావేశానికి ముందే పాఠశాలలకు చేరుకోవాలన్నారు. పాఠశాలలో తనిఖీ సమయంలో అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించాలన్నారు. విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలు పెరిగే విధంగా, ఉపాధ్యాయులు గుణాత్మక విద్యను అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహించే ఉపాధ్యాయుల పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. తనిఖీ అధికారులు పాఠశాలల్లో 3,4,5 తరగతులకు అమలు చేస్తున్న కార్యక్రమాలను పరిశీలించి నివేదికను యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. డిజిటల్ టెక్నాలజీని విద్యార్థుల అందిపుచ్చుకునే విధంగా నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. అలాగే మార్చి 18 నుంచి ప్రారంభమయ్యే 10 పరీక్షలకు విద్యార్థులను పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయాలన్నారు. మండల విద్యాశాఖ అధికారులు వారి పరిధిలోని పాఠశాలలను పరిశీలించి వెనుకబడ్డ విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. దీనికి ముందు స్థానిక భవిత కేంద్రాన్ని సందర్శించి విద్యార్థుల విద్యా స్థాయిని పరిశీలించారు.సమావేశంలో సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎ.మధుసూదన్‌రావు, రామచంద్రపురం ఉప విద్యాశాఖ అధికారి శ్రీపాద నరసింహ ఫణి, సీనియర్ ఎంఇఒ బొజ్జా రమణశ్రీ, సమగ్ర శిక్ష కార్యాలయ ఫైనాన్స్ అండ్ అకౌంట్ అధికారి జి.ప్రవీణ్ కుమార్, డిఇఒ కార్యాలయ ఎడి లు నక్కా సురేష్, విజయలక్ష్మి, సెక్టోరల్ అధికారులు తదితరులు పాల్గొ న్నారు.

సాగునీటి కొరత నివారణకు చర్యలు

ప్రజాశక్తి-అయినవిల్లి

వరి సాగు కు నీటి కొరత రాకుండా పంట కాలువలు ఆధుని కీకరించేందుకు చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ శాఖ అధికారి మౌనిక తెలిపారు. సిరిపల్లి గ్రామంలో గురువారం ఆమె పంట కాలువలు పరిశీలించారు. కాలువల్లో పేరుకు పోయిన పూడికను తీసేందుకు చర్యలు చేపట్టడతావని రైతులు సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు గన్నవరపు శ్రీనివాసరావు, ఎంపిపి మట్ట పర్తి నాగ విజయలక్ష్మి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కాకిలేటి శ్రీనివాస్, రైతు సంఘ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అక్షరాస్యతపై అవగాహన

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఆత్రేయపురం ఎస్‌బిఐ ఆధ్వర్యంలో గురువారం ఆర్థిక, మరియు అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నాబార్డ్ వారి సౌజన్యంతో వాడపల్లి, లొల్లి, ఉచ్చిలి, కట్టుంగ గ్రామాలలో చేపట్టారు.. ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించేందుకు రాజమహేంద్రవరం కళాకారులు విభూతి బ్రదర్స్ వారిచే మెజీషియన్, మ్యాజిక్ షోలు వంటి పలు ప్రదర్శనలు అక్షరాస్యత అవగాహన కళా ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆత్రేయపురం శాఖ మేనేజర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బ్యాంకులపై , బీమా సదుపాయాలు నగదు రహిత లావాదేవీలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రవీణ్ కుమార్ మరియు సిబ్బంది, డ్వాక్రా సంఘాల మహిళలు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రొటోకాల్ ఉల్లంఘనపై ఎంఎల్‌ఎ వేగేళ్ల ధ్వజం

ప్రజాశక్తి-మండపేట

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ వేగుళ్ల

స్థానిక గొల్లపుంత కాలనీలో అందరికి ఇల్లు పథకంలో భాగంగా నిర్మించిన టిడ్కో ప్లాట్ల పంపిణీ కార్యక్రమంలో ప్రొటోకాల్ ఉల్లంఘనపై ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ధ్వజమెత్తారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారపక్ష నాయకులు ఇటీవల జరుగుతున్న ప్రతి సమావేశంలోనూ గత ప్రభుత్వ హయాంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని విమర్శించడంతో బాటు ప్రతి గ్రామంలో తాము చేసిన అభివృద్ధిపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలపై అవాకులు చవాకులు మాట్లాడుతున్నారన్నారు. టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల పక్కనే వైసిపి ప్రభుత్వం చేసిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. ఇటీవల నియోజకవర్గంలో విద్యుత్ పనుల నిమిత్తం రూ.5 కోట్లు మంజూరయ్యాయని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు తెలిపారన్నారు. వాటికి సంబంధించిన ఉత్తర్వులు విలేకరుల ద్వారా నియోజకవర్గ ప్రజలకు తెలపాలన్నారు. బుధవారం జరిగిన టిడ్కో ఇళ్ల అప్పగింత సభలో రాజ్యాంగాన్ని అపహాస్యం చేసే విధంగా శిలాఫలకంపై సభాధ్యక్షునిగా తనపేరుకు బదులుగా చైర్పర్సన్ పేరు వేశారన్నారు. గతంలోనూ ఇలాగే చేస్తే తాను ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే వారి ఆదేశాలమేరకు శిలాఫలకం మార్చారన్నారు. అయినప్పటికీ అధికారుల తీరులో మార్పు లేదన్నారు. ప్రొటోకాల్ లేని వ్యక్తులను తనను దూషించేందుకు స్టేజ్ పైకి ఎక్కించారన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చంద్రు శ్రీవర ప్రకాష్, జొన్నపల్లి సూర్యారావు, నాగు పాల్గొన్నారు.

రామకృష్ణకు ఆదర్శ యూత్ సన్మానం

ప్రజాశక్తి - ఆలమూరు

సత్కరిస్తున్న ఆదర్శ యూత్ సభ్యులు

చెముడులంక గ్రామవాసి క్రికెట్లో బెస్ట్ బౌలర్‌గానిలిచిన లైన్‌మ్యాన్ రామకృష్ణను ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముందుగా లైన్మెన్ రామకృష్ణ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. యూత్ సభ్యులు మాట్లాడుతూ విద్యుత్ శాఖలో జరిగిన రాష్ట్ర స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నెల్లూరులో జరిగిన క్రికెట్ టోర్నమెంట్లో మొత్తం 32 జట్లు పాల్గొనగా అత్యధిక ప్రతిభ కనపరిచిన రాజమహేంద్రవరం సర్కిల్ టీం విజయం సాధించిందన్నారు. టోర్నమెంట్లో మన గ్రామవాసి కడియం మండలం దుళ్ళ లైన్ మెన్గా విధులు నిర్వహిస్తున్న అడబాల రామకష్ణ బెస్ట్ బౌలర్ గా నిలిచాడన్నారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు బడుగు సూరిబాబు, నేతల వీరసుబ్రహ్మణ్యం, గుర్రపు రత్నంరాజు, బిఎస్‌పి నియోజకవర్గ అధ్యక్షుడు గుర్రపు కొత్తియ్య, అంబటి సింగ్, మెట్టి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట మండల ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-కొత్తపేట

కొత్తపేట మండలంలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు గురువారం జరిగింది.ఈ సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నిక గురించి చర్చించారు. అనంతరం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షునిగా జగతా శ్రీరామచంద్రమూర్తి(సాక్షి), అధ్యక్షునిగా వేగిరౌతు వెంకటనారాయణ (ఆంధ్రజ్యోతి), ప్రధాన కార్యదర్శిగా మట్టపర్తి జితేంద్ర కుమార్ (సివిఆర్ న్యూస్), కోశాధికారిగా శ్రీఘాకోళ్ళపు లక్ష్మీనారాయణ (విశాలాంధ్ర), ఉపాధ్యక్షులుగా నామాడి రాజేంద్రప్రసాద్(వార్త) , గెడ్డం సురేష్ కుమార్ (ఆంధ్రప్రభ) జాయింట్ సెక్రటరీగా చోడపనీడి ఏసు(సూర్య), అడపా ప్రసాద్ (సాక్షి ఛానల్), కార్యవర్గ సభ్యులుగాలను ఎన్నుకున్నారు.

కేశనకుర్రులో సిసి రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-ఐ.పోలవరం

కేశనకుర్రు గ్రామ పంచాచయతీ పరిధిలో పెదలంక గ్రామంలో ఉన్న పుంత రోడ్డు ర్మాణానికి గురువారం జెడ్‌పిటిసి సభ్యులు ముదునూరి సతీష్ రాజు శంకుస్థాపన చేశారు స్థానిక సర్పంచ్ బీర సత్యకుమారి సమక్షంలో ఎంపిపి.మోర్త రాణి మిరియం జ్యోతి, వైసిపి మండల కన్వీనర్ పిన్నమరాజు వెంకట పతిరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు రూ. 10 లక్షల సిఎస్ఆర్ నిధులతో రోడ్డు నిర్మించనున్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి పిన్నమరాజు బాబ్జిరాజు, సొసైటీ అధ్యక్షులు యిందుకూరి రంగరాజు, వైసిపి జిల్లా జనరల్ సెక్రటరీ మోకా రవికుమార్, ఎంపిటిసి .సభ్యురాలు చెల్లి రమాదేవి, మల్లికార్జునరావు,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

సత్రంలో మొదటి అంతస్తు నిర్మాణానికి..

ప్రజాశక్తి-మండపేట

స్థానిక 14వ వార్డులోని శ్రీరామ్ మందిర్ కమ్యూనిటీ హాల్ బ్రాహ్మణ సత్రం మొదటి అంతస్తు నిర్మాణ పనులకు ఎంఎల్‌ఎ తోట త్రిమూర్తులు, ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావులు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ సాధారణ నిధులు రూ.25 లక్షలతో బ్రాహ్మణు ల సౌకర్యార్థం కమ్యూనిటీ హాలు మొదటి అంతస్తు నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ సంఘం చైర్మన్ పేరా కామేశ్వరరావు, మాజీ ఎంఎల్‌ఎ బిక్కిన కష్ణార్జునచౌదరి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రెడ్డి రాజాబాబు, వార్డు కౌన్సిలర్, పలువురు బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

'గుడ్ సీడ్' సహకారంతో స్టడీమెటీరియల్ అందజేత

ప్రజాశక్తి-కాట్రేనికోన

జిల్లా పరిషత్ హైస్కూల్ సాపేవారిపల్లిలో గుడ్ సీడ్ ఫౌండేషన్ అధినేత కుంచె వెంకట రమణారావు ఆర్థిక సహకారంతో సమకూర్చిన పదవ తరగతి స్టడీ మెటీరియల్ ను పాఠశాల హెచ్‌ఎం ఆర్.రమేష్ నాయుడు చేతుల మీదుగా గురువారం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్ సీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రమణారావు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. సైన్స్ ఉపాధ్యాయులు ఎన్.ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ యుటిఎఫ్ ప్రచురించిన ఈ ఎస్ఎస్‌సి స్టడీ మెటీరియల్‌ను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు అందివ్వడం ద్వారా మరింత ఎక్కువ మార్కులతో ఉత్తీర్ణత సాధించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్‌బిఎస్ఎన్.మూర్తి, మీనాక్షి, ప్రసాద్, దుర్గా శ్యామల, గెడ్డం ప్రదీప్, ఎం.శ్రీనివాసరాజు, కె.శ్రీనివాసరావు, బాల సాగర్, విద్యార్థులు పాల్గొని ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-కొత్తపేట

కొత్తపేట సబ్ స్టేషన్ నందు మరమ్మతులు మరియు కొత్తపేటలో లైన్ పనులు చేసే నిమిత్తం సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు కొత్తపేట, వాడపాలెం, గంటి, పలివెల, అవిడి, కండ్రిగ, మందపల్లి, ఏనుగు మహల్ గ్రామాలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు. **కాట్రేనికోన** కాట్రేనికోన సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి పల్లంకూరు, ఫీడర్ 11 కెవి ఆర్‌డబ్ల్యూఎస్ ఫీడర్లలో ఓవర్ లోడ్ కారణంగా శుక్రవారం చేపట్టే పనులు, చెట్లు తొలగింపు కారణంగా విద్యుత్ సరఫరాకు ఉదయం 9 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోకా రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని కాట్రేనికోన, వేట్లపాలెం, జీకే పోరా, గద్దెనపల్లి, నడవపల్లి, కొండలేశ్వరం, కొప్పిగుంట పల్లం, కందికుప్ప, పల్లంకురు, బలుసుతిప్ప, మొల్లేటి మొగ, గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తామన్నారు

విద్యార్థులకు పెన్నులు, అట్టల పంపిణీ

ప్రజాశక్తి-ముమ్మిడివరం

నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బాలికల మరియు బాలుర పాఠశాలకు చెందిన 102 మంది బాలికలు, 86 మంది బాలురకు గురువారం కాట్రేనికోనకు చెందిన నవ భారత్ గ్రామీణ అభివృద్ధి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అంగాడి రేవతి సమకూర్చిన పెన్నులు, అట్టలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యాభివృద్ధికి సంస్థ మరిన్ని సేవల కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్.పరిమళ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న 'నవభారత్' ట్రస్ట్ చైర్మన్, విద్యార్థినులు, ఉపాధ్యాయులు

మిడ్డే మీల్ కార్మికులను ఆదుకోవాలి

ప్రజాశక్తి -మామిడికుదురు

మధ్యాహ్న భోజన పథకం కార్మికులను ఆదుకోవాలని జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డపల్లి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. మామిడికుదురు నూకాలమ్మ ఆలయం వద్ద గురువారం జరిగిన మండల మధ్యాన్న భోజన పథకం కార్మికుల సంక్షేమ సంఘం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కు పంపించామన్నారు. అనంతరం మండలకమిటీ సభ్యులుగా నీలం ధనలక్ష్మి, చెల్లుబోయిన నాగలక్ష్మి, చింతా కష్ణవేణి, ఆకుల వెంకట లక్ష్మి, మొలేటి పార్వతి,చదలాడ భవాని, నీలం మంగ ఎన్నికయ్యారు.

సిసి రోడ్లు ప్రారంభం

ప్రజాశక్తి-మండపేట

పట్టణం 1,29వ వార్డుల్లో నిర్మించిన సిసి రోడ్లు, కల్వర్టను ఎంఎల్‌సి తోట త్రిమూర్తుల గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వేగుళ్ళ పట్టాభిరామయ్యా చౌదరి, కోప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఎంఎల్‌సి తోట మాట్లాడుతూ పట్టణంలో అనేక అభివృద్ధి పనులను చేపట్టి పూర్తి చేశామన్నారు.

జిల్లా ప్రధాన న్యాయ అధికారి వారి కార్యాలయము
తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం

పత్రికా ప్రకటన ది. 16-02-2024

శ్రీ భట్లంకి శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్, అదనపు జె.ఎఫ్.సి.ఎమ్. కోర్టు, అమలాపురం, మీరు స్పెషల్ మొబైల్ జె.ఎఫ్.సి. మేజిస్ట్రేట్ కోర్టు, కాకినాడ నందు పనిచేయుచున్న కాలంలో మూడు సంవత్సరములు పైబిలుకు విధులకు గైరుహాజరు అయినందున మీ మీద డి.ఇ. ఫైల్ నెంబర్ 01/2021 నందు శాఖాపరమైన విచారణ జరిపి 31-01-2024 ఉత్తర్వులు ప్రకారము మిమ్ములను శాశ్వతంగా ఉద్యోగం నుండి తొలగించి ఉన్నారు. కావున మీకు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయుచున్నాము.

జిల్లా ప్రధాన న్యాయమూర్తి
తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

రాయుడు బ్రహ్మానందం (లేటు) గారి కుమారుడు రాయుడు చంద్రకుమార్, రాజమహేంద్రవరం, ఆర్యాపురం, డోర్ నెంబర్ 12-4-6 నివాసినైన నా యొక్క ఒరిజినల్ దస్తావేజులు, విశాఖపట్నం సబ్బవరం సబ్ డివిజన్ గుల్లేపల్లి గ్రామం తాలూకు మెట్టు సర్వే నెం. 81/1, 5, 6, 7, 10 to 13 మరియు సర్వే నెం. 83/1 to 5లో చెందిన నెం. 68 ప్లాటు స్థలం చెందిన అనగా 200 చ॥గ॥ 168 చ॥మీ॥ విస్తీర్ణం గల ఆస్తి దస్తావేజులు దివి. 10-2-2024న నా యింటి నుండి అనగా ఆర్యాపురం నుండి దేవీచౌక్‌నకు నేను నా మోటారు సైకిల్‌పై జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా మార్గమధ్యలో పడిపోయినవి. కావున దొరికినవారు ఈక్రింది అడ్రసుకు తెలియజేయవలసిందిగా కోరుచున్నాను.

రాయుడు చంద్రకుమార్
S/o. బ్రహ్మానందం (లేటు), డోర్ నెం.12-4-6
ఆర్యాపురం, పూజా ప్లాజా అపార్టుమెంటు
ప్లాట్ నెం. టి1, రాజమహేంద్రవరం
సెల్: 9848179154

దస్తావేజులు పోయినవి

తూర్పుగోదావరి జిల్లా, కడియం మండలం, కడియపులంక గ్రామానికి చెందిన బచ్చు శ్రీదేవి (శ్రీలక్ష్మి), భర్త: బచ్చు శ్రీనివాస్ (లేటు) అను నాకు, సదరు జిల్లా కోరుకొండ మండలం, బూరుగుపూడి గ్రామం **సర్వే నెంబర్లు 459/4ఎ, 4బి** లలో గల 38 సెంట్లు భూమికి సంబంధించిన 3126 మరియు 3121 నెంబర్లు గల ఒరిజినల్ దస్తావేజులు కడియపులంక నుండి కడియం వెళుతుండగా మార్గమధ్యలో పడిపోయినవి. దొరికినవారు క్రింది చిరునామాలో సంప్రదించాలని కోరుతున్నాము.

బచ్చు శ్రీదేవి (శ్రీలక్ష్మి)
డోర్ నెం. 9-36, కడియపులంక,
కడియం మండలం, తూర్పుగోదావరి జిల్లా
సెల్: 93907 08706

In the Court of the Hon'ble IInd Addl. Dist. Court, Amalapuram
E.P. No. 676 of 2020 in **ARC No. 31 of 2014**

Between:
M/s. Shriram City Union Finance Ltd., Razole Branch, rep. by its Regional Manager cum GPA Sri. D.Ram Mohan. ***...D.Hr***
Vs
Undapalli Rama Krishna & Others ***...J.Drs***

2nd J.Dr: Undapalli Varalakshmi, W/o. Rama Krishna, D.No. 1-18, Near Cheruvu, Kesavadasupalem, Sakhinetipalli Mandal.

The above named D.Hr company has instituted the above EP against you, and the same stands posted to **27-02-2024 at 10.30** AM for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.

//By the orders of the Hon'ble court//

Amalapuram
Dt.12-02-2024

D.V.V.S.MURTHY
Advocate, Amalapuram
Cell: 9848344577

In the Court of the 9th Additional District Judge (MACT) at Kovvur, W.G.Dt.
M.V.O.P. No. 45/2022

Between:
1. Sri. Sankavarapu Venkatesh ***...Petitioner***
AND
1. Sri. Baladev Uraon and Others ***...Respondents***

Notice to 1st and 2nd Respondents

1st Respondent:
Baladev Uraon, S/o. Ramdular Oran, aged 31 years, Male, Hindu, Driver of Lorry bearing No. KL 01 AF 8311, R/o. Ward No-5, Husaru Post, Kariwadih Post, Kharunundhi Bhaluhi, Jharkhand.

2nd Respondent:
Gunasekaran Sundreswaran, S/o. Sundreswaran, aged 40 years, Male, Hindu, Owner of Lorry bearing No. KL 01 AF 8311, R/o. D.No. 7-10-7, Auto Nagar, Rajahmundry, E.G.Dt.,

In the above matter you are the 1st and 2nd Respondents and for your appearance the case was posted **to 18-03-2024.** On that day you can appear on your own or through an Advocate before the Hon'ble Court at 10.30 A.M. Hence the case is decreed against you in your absence.

(Order of the Hon'ble Court)

KODURI NARASIMHA RAO
Advocate, Kovvur
Cell: 9440130579

మహారాజశ్రీ 1వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 269/2023

Between:
1. Maharaja Marketing, Represented by its Proprietor Mr. Rajput Ajitpal Singh Deora, Son of Ganapathi Sing Deora
2. Mr. Rajaput Ajitpal Singh Deora ***...Plaintiffs***
AND
1. M/s. Somsu Marketing Pvt. Ltd., C/o. #6-10, Canal Road, Gopalapuram, Ravulapalem Mandal.
2. Gudimetla Sarath, rep. by its Director of Company, C/o. #6-10, Canal Road, Gopalapuram, Ravulapalem Mandal.
3. Natarajan Raja Gopalan, rep. by its Managing Director of Company, C/o. #6-10, Canal Road, Gopalapuram, Ravulapalem Mandal. ***...1, 2, 3 Defendants***

పై నెంబరు దావాలో 1, 2, 3 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 06-3-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కె.భరణికుమార్
రాజమండ్రి **ఎ.సాయికిరణ్‌కుమార్**
16-2-2024 అడ్వకేట్స్, రాజమండ్రి